# ఇన్‌సైడ్


| | |
|---|---|
| ఈవారం తారలు....... | 2 |
| ఎడిటర్‌తో ముఖాముఖి.... | 3 |
| హాయ్........... | 4 |
| ఫన్‌'ఛ్' | 5 |
| హ్యూమరథం........ | 6 |
| వందే విష్ణుం...... | 7 |
| దైవం.............. | 8 |
| పల్లె............. | 9 |
| సిని'మాయా'లోకం......... | 10 |
| శతమానంభవతి....... | 11 |
| చరిత్రలో ఈవారం....... | 12 |
| వింతలు-విశేషాలు....... | 13 |
| చిన్నారి......... | 14 |
| సై-ఆట....... | 15 |
| కవర్‌స్టోరీ....... | 16 |
| హెల్త్‌గైడ్...... | 20 |
| దర్శనం......... | 21 |
| వాత్సాయనం...... | 22 |
| తెలుసుకోండి'లా'... | 24 |
| జిహ్వ...వహ్వ ....... | 25 |
| ఈ వారం కథ.... | 26 |
| క్రైంస్టోరీ........... | 27 |
| సంఖ్యాలజీ.... | 28 |
| భవిత............... | 29 |
| రాశి-వాసి......... | 30 |
| తూర్పు-పడమర.... | 31 |


## హాయ్...

### కవర్ పేజీ అదిరింది


ఫిబ్రవరి 27వ తేదీ ఆదివారం సంచిక తక్కువ రంగులతో చూడ ముచ్చటగా ఉంది. ఈ వారం తారలు శీర్షిక ఆసక్తికరంగా ఉంది. ఇక 'ఎడిటర్‌తో ముఖాముఖీ' చాలా సమస్యల్ని ఏ కోణంలో చూడాలో తెలియచేస్తోంది. నవ కవిత్వంలో మరిన్ని కవితలు ఇవ్వగలిగితే కొత్త కవులకు ఎంతో ప్రోత్సాహం మీ మా పత్రిక ద్వారా లభిస్తుంది. ఫంచ్‌లో కార్టూన్లు మా ఇంటిళ్ళ పాదినీ కడుపుబ్బ నవిస్తున్నాయంటే అతిశయోక్తి కాదు. హ్యూమరథంలో వ్యాసం, పేరడీ కవితలు మాకు మంచి కాలక్షేపాన్నిస్తున్నాయి. ఈ వారంతో పరశురామావతారం పూర్తి అయిపోవడం అసంతృప్తిగా ఉంది. పల్లె శీర్షికన ఎన్నో గ్రామాల్ని పరిచయం చేస్తున్నారు. సంతోషం. సీను వైట్లతో చిట్ చాట్ ఆసక్తికరంగా ఉంది. చరిత్రలో ఈ వారం మొత్తం ఆదివారం సంచికకే హైలైట్‌గా ఉంది. ఏమైనప్పటికీ ఆదివారం సంచికను మరిన్ని పేజీలకు పెంచితే బాగుంటుందనిపిస్తోంది. ఇంత చక్కని సమాచారాన్ని, వినోద విజ్ఞానాలనీ మన పత్రిక ద్వారా అందిస్తున్నందుకు యాజమాన్యానికీ, సిబ్బందికీ ధన్యవాదాలు తెలపకుండా ఉండలేకపోతున్నాను.

*- మాగంటి సుధీర్ బాబు, తణుకు, ప.గో.జిల్లా*

==========================

### విలువైన విజ్ఞానం

ఆదివారం సంచిక ఎంతో విలువైన సమాచారాన్ని మాకు అందిస్తోంది. ముఖ్యంగా వాత్సాయనంలో ఇటీల మీరు ఇస్తున్న భంగిమలు మా దంపతులకు ఎంతో ప్రోత్సాహకరంగా ఉన్నాయి. ఈ శీర్షికలో ఈ వారం సమస్యలు, సమాధానాలులో కేవలం ఒకే ప్రశ్న- సమాధానంతో ముగించడం బాగాలేదు. అవసరమైతే మరో




పేజీ పెంచి అయినా అనేక సమస్యలకు పరిష్కారాలు చూపితే ఎందరికో ఉపయోగపడుతుందనేది మా విజ్ఞప్తి. అలాగే జిహ్వ వహ్వ లో మీరు ఇస్తున్న సూచనలను బట్టి మాకు తెలియని పలు వంటకాల్ని తయారు చేసుకుంటున్నాం.

*- బోణం సుశీల, విశాఖపట్నం*

==========================

### 'యోగ' స్ఫూర్తి దాయకం

ఈ వారం కవర్‌స్టోరీ మన పత్రిక స్థాయికి తగిన విధంగా ఉంది. అనేక సూచల్ని ఆచరించ దానికి ప్రయత్నిస్తున్నాం. ఈ వ్యాసంలో నివారించవలసిన ఆహారం, తీసుకోవలసిన ఆహారం గురించి బాగా తెలియచెప్పారు. భళారే చిత్రం శీర్షిక భళా అనిపించింది. ఆ చిత్ర విచిత్రమైన ఫొటోలు మా ఇంటిళ్ళపాదినీ అబ్బురపరుస్తున్నాయి. భవితలో రత్నధారణ సూచనలు ఉపయోగకరంగా ఉన్నాయి. ఇక సంఖ్యాలజీ చాలా బాగా ఉంటోంది. నిజం శీర్షికలో కథ అయ్యో! అప్పుడే అయిపోయిందా అనిపిస్తోంది. తెలుసుకోండి లా పలువురికి మేలు చేస్తున్నదనడంలో సందేహం లేదు.

*- అంబటి రామకృష్ణ, హైదరాబాద్*

## తేనె లొలికె తెలుగు

తేనె లొలికెడి తీయని తెలుగు భాష
వేరు భాషల యందున లేదు
వివిధ భాషల విజ్ఞాన విషయములను
చిత్తశుద్ధితో నేర్చుకో చిక్కులేదు
అన్యభాషల నేర్పిన యంతలోన
మాతృమూర్తియు నేర్పిన
మధురమైన భాషను
మరచుట నీకెట్లు భావ్యమగును
మధురమైన తెలుగుభాష మరచి నేడు
ఇతర భాషల ప్రేమించుటేమి వింత
మాతృభాషలో నున్నట్టి మధుర రసం
అన్య భాషల యందున లేదు
అమ్మ పిలుపులో నున్నట్టి మధుర రసం

## నవకవిత్వం

వేరు భాషల యందున లేదు
తెలుగు వెలుగుల జిలుగును తెలుసుకొమ్ము
తెలుగు లేకున్న లోకాన వెలుగులేదు.

*- శ్రీకాళహస్తి వెంకటశేషగిరిరావు, నెల్లూరు - 524004.*

==========================

## తోలుబొమ్మ

నన్ను తోలుబొమ్మలా ఆడిస్తున్నదెవరు?
దేవుడా? లేక నాలో వున్న మరో నేనా?
పైకి అందరిలో ఒక్కడిగా...
లోన నాకోసం నేను ప్రత్యేకంగా
ఎప్పుడూ నేను ఇద్దర్లా వుంటాను
ఉప్పుకప్పురంబు లాగా
లోనున్న వాడిని మీరెప్పుడూ చూడలేదు
వాడెప్పుడూ అవకాశాలకోసం
కాచుక్కూంటాడు
దొరికిందంటే అక్కోపస్నే
అమాంతం చుట్టేస్తాడు
ఒక్కోసారి సిగ్గూ అభిమానం
అన్నీ వదిలేస్తాడు
అందరికీ కనిపించేది గోముఖవ్యాఘ్రు
అమాయకత్వం
అందరి సింపతి కొట్టేయాలన్న తాపత్రయం
నేను ఒక్కడ్నీ సుఖంగా
స్వార్థంగా బ్రతకాలంటే
ఇద్దరుగా ద్విపాత్రాభినయం తప్పదు?

*- ప్రతాప వెంకట సుబ్బారాయుడు*